RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 07 ఏప్రిల్ 2025 quicktodaynews.com



## మణికంఠ ట్రాక్టర్స్

### యూనియన్ నూతన (చర్లపాలెం) కమిటీ ఎన్నిక..



**తొర్రూరు ఏప్రిల్ 06(క్విక్ టుడే న్యూస్)**

మండలం లోని చెర్లపాలెం గ్రామంలోని మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొత్త శ్రీధర్ రెడ్డి, ఎక్కటీ వాసుదేవ రెడ్డి, జున్నుగా అనంతరెడ్డి, నూతన అధ్యక్షుడిగా సముద్రాల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గజ్జి యాకన్న, కోశాధికారిగా కట్ల మునీందర్, ఉపాధ్యక్షుడిగా గజ్జి మహేష్, సహాయ కార్యదర్శిగా చీకటి అజయ్, గౌరవ సలహాదారులుగా అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, సముద్రాల వెంకన్న, పులుగుజ్జ ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్ రెడ్డి, ఎద్దు ఐలయ్య, సంతోష్, యాకయ్య, నవీన్, సైదులు, గౌస్, సతీష్, మధుసూదన్ రెడ్డి, శివ యాకయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల వెంకన్న, గజ్జి యాకన్న లు మాట్లాడుతూ మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చిన ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా మమ్ములను ఎన్నుకోవడానికి సహకరించిన కమిటీ మెంబర్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## హక్కుల కోసం పోరాడిన

# మహనీయులు బీ.టి రణదీవే.

### సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్.

### సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బీ.టీ రణదీవే వర్ధంతి.




**తొర్రూరు ఏప్రిల్ 06(క్విక్ టుడే న్యూస్)**

కార్మికు ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసమే పోరాడిన మహోన్నత వ్యక్తి అని.. వారి ఆశయ సాధన కోసం కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు తొర్రూరు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బీ.టి రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు చూపిన బాటలో అసంఘటిత కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని... పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవడం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, బొమ్మనబోయిన కుమార్, రామకృష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 06 (క్విక్ టుడే న్యూస్)**

రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పలు రైస్ మిల్లులను సందర్శించి, రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఓ రైస్ మిల్లు వద్ద ధాన్యం కొనుగోలుకు నిరాకరించడంతో మిల్లు యజమానితో మాట్లాడి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో ఆయకట్టులో రైతులు అత్యధికంగా సన్న రకం దాన్యాన్ని పండించారని, ధాన్యం కొనుగోలు చేయడంలో మిల్లర్లు సాకులు చూపి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. మిల్లులవద్దకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించిన మిల్లర్లు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ధాన్యం పచ్చిగా ఉన్న పచ్చ గింజలు ఉన్న, డ్రై ఉన్న కొనుగోలు చేయడం లేదని, దీనివల్ల రైతులు మిల్లుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెచ్ఎంటి రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని దీనివల్ల ఆ పంట సాగు చేసిన రైతులు దాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అంతే కాకుండా ధాన్యం మద్దతు ధర కు 200 రూపాయలకు తగ్గించి ధర వేస్తున్నారని, వేయింగ్ కాంటాల వద్ద మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లుల వద్దకు వచ్చిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా నాయకులు పాధూరి గోవర్ధన తదితరులు ఉన్నారు.

## కమనీయం..రమణీయం

# రాములోరి కల్యాణం

**తొర్రూర్ ఏప్రిల్ 06(క్విక్ టుడే న్యూస్)**

పట్టణ కేంద్రంలోని పలు భక్త మండల్లు, సంఘాల వారు శ్రీ సీతా రాముల కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు. పాటిమీద ఉన్న సీతా రామమందిరం ప్రాంగణం వద్ద కల్యాణ వేడుకలు ఆదివారం ప్రాతఃకాల పూజ, ఉదయం9 గంటలకు జరుగగా, రామ



మందిరం నుండి మంగళ వాయిద్యాలతో శ్రీ సీతారామచంద్రుల ఉత్సవ మూర్తులతో ఊరేగింపు గా బయలుదేరి ఉదయం 11 గంటలకు శివాలయం దగ్గర ఎదురుకోలు కార్యక్రమం ఉత్సాహం గా జరిగింది. అనంతరం పాటిమీద సీతారా మ మందిర ప్రాంగణంలో అభిజిత్ శుభలగ్న ముహూ ర్తమున శ్రీ సీతారాములకళ్యాణ మహోత్సవం పురోహితులు కొల్లావజ్జుల రమేష్ శర్మ రేణుకుంట్ల శివ, కళ్యాణం ను స్వామి వారి ప్రవర, కంకణ యజ్ఞపవిత ధారణ జీలకర్ర బెల్లం, మంగళ సూత్రం ధారణ, తల్లాంబ్రాలు వివాహ తంతు ను వేద మంత్రాల తో ఘనంగా నిర్వహించారు.క్యూ లైన్ లో స్వామివారి అక్షింతలు, తీర్థ ప్రసాద వితరణ,సాయంత్రం హవనం పూర్ణాహుతి, సాయం త్రం 6 గంటల నుండి శ్రీ సీతారా మ చంద్రమూర్తి సపరివార సమేతంగా పట్టణ ప్రధాన వీధిలో ఊరేగింపు కార్యక్రమంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో వ్యాపారస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో 'నియోజ కవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి మాట్లా డుతు పట్టణం లో భక్తి భావాన్ని పెంచు తూ శ్రీ సీతా రాముల కళ్యాణం వ్యాపార సంస్థ ఎన్నో ఏళ్ళు గా నిర్వహించడం అభినందనీ యం అన్నారు. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి,



కోశాధికారి మచ్చ సురేష్, తల్లాడ హీరాధర్ చిదురాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చలువాది సత్యనారాయణ, పెరుమాళ్ళ చక్రపాణి ,సలహా కమిటీ సభ్యులు మచ్చ లక్ష్మయ్య పంజాల ఉపేందర్,బోనగిరి శంకర్ సహాయ కార్యద ర్శులు, వాఖ్యత ఇమ్మడి రాంబా బు,మాజీ అధ్యక్షులు సలహా కమిటీ భాధ్యులు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు పురప్రము ఖులు మహిళలు, సి ఐ గణేష్, పోలీస్ సిబ్బం ది, పాల్గొన్నారు. భక్తి సంగీత విభవరి, చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టు కున్నా యి.అదే విధంగా పట్టణం లో స్వామివి వేకానంద యువజన సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన సీతా రాముల కళ్యాణం లో ఝాన్సీ రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు వజీనేపల్లి అనిల్ కుమార్, కుర్ర శ్రీనివాస్, గట్టు కమలాకర్, తో పాటు బుద్ద శేఖర్, రేగురి శ్రీనివాస్, చర్వీరాల కిరణ్ పాల్గొనగ, మురళి కృష్ణ మందిరం లో మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం, ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ప్రొద్దుటూరు గౌరీశంకర్ బిజ్జల అనిల్,మచ్చ సోమయ్య, మెహన్ రెడ్డి,రమేష్ జమున, టీచర్స్ కాలనిలో వినాయక అసోసియేషన్,యాకయ్య, విజయ్, దుబ్బ తండా వద్ద హనుమాన్ దేవాలయం లో శ్రీ సీతా రాముల కల్యాణమును ఆయా సంఘాల బాధ్యులు ఘనంగా నిర్వహించారు....

## ఎన్ఐఎన్ కాలనీలో

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### అన్నదానం నిర్వహించిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి- ఉషారాణి

**బోడుప్పల్, ఏప్రిల్ 6 (క్విక్ టుడే న్యూస్):**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్ఐఎన్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర శివాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి- ఉషారాణి దంపతులు భక్తులకు అన్న ప్రసాదా వితరణ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ 19వ డివిజన్లో

# వైభవంగా సీతారాముల కళ్యాణం





**పీర్జాదిగూడ, ఏప్రిల్ 6 (క్విక్ టుడే న్యూస్):**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ లోని పార్వతీ నగర్, న్యూ శ్రీరామ్ నగర్ కాలనీ లో వెలసిన శ్రీ సీతారామాం జనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ రామనవమి ఉత్సవ వేడుకలు అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. అశేష భక్త జనం, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, సీనియర్ సిటిజన్ల సమక్షంలో శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. స్వామివారికి మాజీ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ నేత జంగారెడ్డి, చంద్రారెడ్డి, దిబ్బి శ్రీను సోషల్ మీడియా వారియర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY



### సీతారాముల కళ్యాణ ఉత్సవంలో

## పాల్గొన్న 79వ వార్డు కార్పోరేటర్

**చలివేంద్రం ప్రారంభించిన రౌతు శ్రీనివాసు**



**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):**

79 వా వార్డ్ కార్పొరేటర్ రైతు శ్రీనివాస్ శ్రీరామనవమి సందర్భంగా పాతాగనంపూడి, గల్లవానిపాలెం, శనివాడ జాబిలి హిల్స్, దిబ్బపాలెం, దేశపాత్రునిపాలెం, జాజులవానిపాలెం, లంకల పాలెం, రామాలయాలలో జరుగుచున్న సీతారాముల కళ్యాణ ఉత్సవంలో పాల్గొనడం జరిగినది. అలాగే లంకెలపాలెం ,గంజిపేటలో అంకాలమ్మ మూడవ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అలాగే అగనంపూడి జంక్షన్ లో పానకం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. జాజులవానిపాలెంలో సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం కార్పోరేటర్ రౌతు శ్రీనివాసు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మోడీ

**- మండల పార్టీ ఇంచార్జి షేక్ బాబా**






**మాడుగులపల్లి, ఏప్రిల్ 06 (క్విక్ టుడే న్యూస్)**

మండల కేంద్రం లోని బీజేపీ పార్టీ కార్యాలయం నందు 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆద్వార్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పార్టీ ఇంచార్జి షేక్ బాబా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ, భారత దేశంలో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోని, ప్రపంచం గర్వించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్, సభ్యులు బొమ్మకంటి నర్సింహా, బీజేవైఎం అసెంబ్లీ కన్వెనర్ (సాగర్) కడియం సైదులు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు జక్క ఇందిరా, మండల నాయకులు పొలగాని ప్రభాకర్, బాల్నే కృష్ణారెడ్డి, దాసరి నాగరాజు, రాచకొండ దశరధ, పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వీరబోయిన సైదులు, వేముల లక్ష్మణ్, మేదరపు విద్యాసాగర్ రెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, దారమళ్ళ నాగరాజు, బూత్ అధ్యక్షులు వంగూరి కోటేష్, చిమట మహేష్, వై.సాయిరెడ్డి, ఎ.శ్రీకాంత్ రెడ్డి, కె.యాదగిరి రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు ప్రధాని శ్రీరామ నవమి శుభాకాంక్షలు



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని ఆశీస్సులు దేశ ప్రజలకు అన్ని ప్రయత్నాల్లో మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఆదివారం ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు.

# కసాయిల చేతిలో వైన్స్ షాపులు

### గ్రామాల్లో జోరుగా కొనసాగుతున్న బెల్ట్ షాపులు

### రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా అమ్మకాలు

### మా రూటే సపరేటు అంటున్న మద్యం దుకాణదారులు

### పట్టించుకోని కూటమి ప్రభుత్వం



**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (క్విక్ టుడే న్యూస్ ):**

లిఅనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పరవాడ మండల గ్రామంలో హెూరెత్తుతున్న మద్యం దుకాణాలు వాటి అనుబంధంగా బెల్ట్ షాపులు .అధికారుల యంత్రంగం సగభాగం వాటా ఉండడంవల్ల రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం దుకాణాలు దీనికి తోడు బెల్ట్ షాపులు. ప్రభుత్వం నిర్ణయించే ధరలు కన్నా. మేము చెప్పేది మిన్న. కోట్లలో వ్యాపార



వ్యవహారం సాగిస్తున్నారు మద్యం దుకాణం యజమానులు. అక్రమత్యం అమ్మకాలపై ప్రశ్నిస్తే వాటి నాపడానికి తోచినంత ప్రసాదం పెడుతున్నారు. వీరి హవాలా అంతా ఇంతా కాదు. గుండాల చేతిలోనే ఈమధ్యం సంఫరా అవుతుంది. కనీసం పోలీస్ యంత్రాంగం కూడా పట్టించుకోలేదు. పైగా కష్టపడి పనిచేసే కార్మికుడు తన కష్టం కోల్ది బయట మద్యం సేవిస్తాడు వెంటనే పోలీసులు స్టేషన్ కి తీసుకెళ్లి పెట్టి కేసులు పెడతారు. లేదంటే సెల్ ఫోన్ తీసుకొని. స్టేషన్లో ఉంచి తగినంత మూల్యం పరిష్కారం చెల్లించుకుంటారు . అమాయక కార్మికులను మాత్రం వేధిస్తున్న పోలీసులు. మద్యం విక్రయాలు చేస్తున్న దొంగలు మాత్రం దొరక్కుండానే తిరుగుతున్నారూ. పోలీసులకు తెలిసినా సరే. వారి వాటా వారికి. నెలవారీగా వెళ్ళిపోతుంది. అంతేకాకుండా బెల్ట్ షాపుల్లో కూడా. నెలవారి వాటా వసూలు చేస్తారు. దీనికి బదులు ఎక్సేంజ్ సి.ఐ కూడా. చూసి చూడనట్టుగా వ్యవహరించమని ఈయన కూడా నెలవారీగా వాట నిమిత్తం నోరు మూసుకుంటారు. అందుకే పరవాడ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం హెూరెత్తిస్తున్నాయి. కళ్ళు థెరిస్తే చాలు ఎక్కడ చూసినా మద్యం బాబులే. బెల్టు షాపులు పరిమిషన్ లేకపోయినా సరే. మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన షాపులు కన్నా కనిపించని మిగతా షాపులు ఎక్కువ. అధికారులకు ఇన్ఫర్మేషన్ తిరిగి అధికారులే సరఫరా వారికి ముందుగానే సమాచారం తెలపడం వల్ల గొప్ప చిప్ గా నడుస్తుంది . ఒక పక్కన ప్రభు త్వం ప్రజల చేతిలోమంచి ప్రభుత్వం అన్న మాట తీరు. ఇక్కడ చూస్తే తెలుస్తుంది. మద్యం దుకాణం షాపులు వారు కల్తీ మందు కూడా విక్రయిస్తున్నారని. ప్రజల ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని ఆరోపిస్తున్నారు ప్రజలు. చంద్రబాబు నాయుడు మద్యం ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేటు అమ్మితే తాట తీస్తాం అన్నమాట లేకపోతే పోయింది. కానీ ఇక్కడ ఎక్కువ ధరలకే అమ్ముతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కల్తీ మందు. తాటతీస్తానన్న చంద్రబాబు. ఇంతలాగా షాపుల్లో కల్తీ జరుగుతున్న సరే. మరి ఎందుకు తాట తీయలేదని ప్రశ్నిస్తున్న కార్మికులు ప్రజలు. ఈమద్యం బాబుల వీరంగం వల్ల ఎంతోమంది స్త్రీలు విద్యార్థి పిల్లలు. కూడా ఎంతో బాధపడుతున్నారు. బస్టాప్ ల ద్వారా కూడా. ఈ మందు బాబులు వీరంగం అంతా ఇంతా కాదు. పీక్స్ తలకెక్కినంత. కొంతమంది గుండాలు బైక్స్ పై విరంగం చేస్తున్నారు. కనీసం పట్టించుకోవడమే మానేసిన అధికారులు తక్షణమే తగు కఠిన చర్యలు తీసుకోవాలని. ప్రజా సంఘాలు ఆమోదిస్తున్నారు లి..

### ఘనంగా జాతీయ

# బిజెపి పార్టీఆవిర్భావ వేడుకలు

### కార్య కర్తలలో భవిష్యత్తు కొరకు పురుడు పోసుకోవాలనే ఆశా భావాన్ని వ్యక్తం చేసిన నేతలు





**అచ్చంపేట, ఏప్రిల్ 06,(క్విక్ టు డే న్యూస్):**

భారతదేశ రాజకీయ చరిత్రలో బీజేపీఒకప్రభంజనం – గండు. శ్రీనివాస్ గౌడ్ , బీజేపీ అచ్చంపేట పట్టణ అధ్యక్షులు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో జాతీయ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకల ను పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించి, భరత మాత చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, బిజెపిపార్టీ కి కార్యకర్తలు ప్రజలకు, వారి సమస్యల పరిష్కార విషయం లో మరింత చేరువ కావాలని, కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సీనియర్ నాయకులు బీజేపీ గిరిజన జాతీయ నేత,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకితీసుకెళ్లాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి కృషి చేయాలని కార్యకర్తలనుఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మండికారి బాలాజీ, రేనయ్య, సైదులు యాదవ్, శ్రీను నాయక్, రాం చంద్రయ్య, రంగినేని రవీందర్, గోలి రేనయ్య, చందులాల్ చౌహాన్, శివ చంద్ర, అమర్, మధు భూపాని, బయ్య రాజు, అభినయ్, చైతన్య చారి, భాస్కర్, బాలకోటి, వెంకటేష్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.